

రవిచిత్ర ఫిలిమ్స్
3.8.79
శ్రీరామ బంటు
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: వై.వి.రావ్
దర్శకత్వం: ఐ.యస్.మూర్తి
పూర్ణ రిలీజ్

రవిచిత్ర ఫిలిమ్స్

శ్రీ రామ బంటు

కథా సంగ్రహం

రామదాసు రామభక్తుడు. దేవాలయంలో శ్రీరాముడి సేవలు చేసుకుంటూ తన కూతుళ్లు సీత, లక్ష్మిని సాకుతూ జీవిస్తున్నాడు. రహీం అతని ప్రాణమిత్రుడు. సైకిల్ షాపు నడుపుకుంటూ మిత్రుడికి తలలో నాలికలావున్నాడు. ఊళ్లో నాగరాజు తన అనుచరులతో కలసి ఊరిని దోచుకు తింటున్నాడు. వాళ్ల దుర్మార్గాలను ఎదిరించలేక తలవంచలేక ఆఊరి ప్రజలు హింసపడుతున్నారు. శ్రీరామనవమి ఉత్సవంలో నాగరాజు సీతను చూశాడు. కన్ను చెదిరింది. రామదాసుని పిలిపించి అమ్మాయిలతో పొందుకావాలని ముఖం మీదే చెప్పాడు. రామదాసు ఈసడించి వెనుతిరిగాడు. నాగరాజు తనఅనుచరులను ఉసిగొలిపి ఆబోతు చేత రామదాసుని చంపించాడు. గాయాలతో రాముని సన్నిధిలో వాలి తన బిడ్డల్ని శ్రీరాముడి చేతుల్లో ఉంచి కన్నుమూశాడు రామదాసు.

అనాథలయిన ఆబిడ్డలకి "శ్రీరామబంటు" హనుమంతుడు కోతిరూపంలో చేదోడు అయ్యాడు. వయసు మీదపడ్డ రహీం సైకిల్ షాపుని సీతకి, లక్ష్మికి అప్పగించి మక్కా వెళ్లిపోయాడు.

సర్వేపనికి ఆఊరు వచ్చిన రఘురాం అనే ఆఫీసరు సీతను, ఆమె వినయసంపదను చూసి ముచ్చటపడ్డాడు. ఇద్దరి మనసులూ కలిశాయి.

కానీ అనాథలయిన ఆ ఆడపిల్లలమీద నాగరాజు అత్యాచారాలు నానాటికీ పెరిగాయి. రఘురాం కూడా కష్టంలో వాళ్లకి బాసటగా నిలబడ్డాడు.

రహీం వాళ్లకు యిచ్చిపోయిన పొలంనుంచి పంటవస్తుండగా నాగరాజు మనుషులు పంటని దోచుకున్నారు. నిస్సహాయంగా కన్నీరు కారుస్తున్న సీతకి మొదటి సారిగా శ్రీరామబంటు అండగా నిలబడ్డాడు. కోతి దుర్మార్గులను ఎదిరించింది. పంటతీసుకుపోతున్న నాగరాజు అనుచరుని వెంబడించి, వెంబడించి చంపింది.

మిగతా దుండగుల బారినుంచి కోతి ఆకుటుంబాన్ని ఎలా కాపాడింది ? ఆడపిల్లల పెళ్లిళ్లు ఎలా చేయించింది ? ఒక రామభక్తునికి జరిగిన అన్యాయాన్ని 'శ్రీరామబంటు' ఎలా రూపు మాపాడు ? (వెండి తెరపై చూడండి.)

పా ట లు

పాట : 1 పాడినవారు : పూర్ణచంద్రరావు & కోరస్

వచనం : అప్పుడు హనుమంతుడు తన స్వామి శ్రీరామచంద్రుని వుంగరాన్ని సీతాదేవికి భక్తితో సమర్పించి "నీ కష్టాలు తీరే సమయం సమీపించింది. త్వరలో రామచంద్రమూర్తి రావణా సురుని జయించి నిన్ను గ్రహిస్తాడు తల్లీ" అన్నాడు. అసలు ఎవరయ్యా హనుమంతుడు ? రామకార్య ధురంధురుడు, శ్రీరామ పాదసేవలో తన జీవితాన్ని చరితార్థం చేసుకున్న పుణ్యమూర్తి, నాటికీ, నేటికీ, చిరంజీవి. మరి ఎక్కడ వుంటాడా హనుమంతుడు...?

శ్లోకం : యత్ర యత్ర రఘునాథ కీర్తనం — తత్ర తత్ర కృతమస్తకాంజలిం
భాష్ప వారి పరి పూర్ణలోచనం మారుతిం—నమత రాక్షసాంతకం ...

వచనం : ఎక్కడెక్కడ తన స్వామి శ్రీరామచంద్రుని నామసంకీర్తనం జరుగుతుందో అక్కడ, రెండు చేతులూ జోడించి ఆనంద భాష్పాలు రాలుస్తూ కూర్చుని వుంటాడుట ఆ భక్తశిఖామణి అణుక్షణం ఆమారుతి జపించే తారకమంత్రం ఏమిటయ్యా....?

రామదాసు : రామ రామ రఘురామ పరాత్పర
రావణ సంహర రణధీరా...

రామదాసు : రథాంగ ధరఘన, పతంగ వాహన
రమారమణ నారాయణా

రామదాసు : చారుశీల సురలోల నిరంజన
సత్యపరాయణ సువిధామా
జానకి రమణా — ధనుజవిరమణా
మారుతి పూజిత శుభచరణా

కోరస్ : రామరామ రఘురామ పరాత్పర
రావణసంహార రణధీరా

రామదాసు : రథాంగ ధరఘన — పతంగ వాహన
రమారమణ నారాయణా...
రామ రామ రామ సీతా—రామ రామ రాం—
కోరస్ : రామ రామ రామ సీతా—రామ రామ రాం—

పాట : 2
రచన : వేటూరి సుందరరామమూర్తి
పాడినవారు : యస్. జానకి.

పల్లవి : కొడకో, నా మేనత్త కొడకో
వగలే సొంతం అనుకో—దిగులే లేదు ఇనుకో
ఎల్లుండే కాశి పొద్దున చేసుకో పెళ్లి చేసుకో : కొడకో :

చరణం 1 : సూపు కలిసిన సుబలగ్గంలో—సురుకు మందిర నామనసు
సేయి కలిపిన సాయంత్రంలో—సెరుకు తీపిర నీ వయసు
అందాలన్నీ—నేచందాలిస్తా
ఈడో జోడో — తాడో పేడో
ఈడో జోడో — తాడో పేడో తేల్చేసుకో : కొడకో :

చరణం 2 : పుట్టిననాడే పదహారేళ్ళు — రానే రాదుర పదిహేడు
బావలు మామలే నాకున్నోళ్ళు — వరసకు చెల్లీ అనలేరు
అందాలన్నీ నేపందెం వేస్తా—
వయసో మనసో—వరసో తెలిసీ
వయసో మనసో వరసో తెలిసీ వాటేసుకో : కొడకో:

పాట: : 3
రచన : వేటూరి సుందరరామమూర్తి
పాడినవారు : పి. సుశీల

పల్లవి : సీతమ్మ సిగ్గుపడింది — సిగ్గుల్లో
సిరిమల్లె మొగ్గేసింది —
రాముని వలపులే — తొలకరి చూపులై
తాకని తనువున — సోకిన వేళ : సీతమ్మ :

1. చరణం : కౌగిలినే కోవెల చేసి — మమతలనే మాలలు వేసి
అందాలన్నీ హారతులిచ్చి — పులకింతలతో పూజలు చేసి
ఏవరాలు అడిగిందో ఆ జవరాలు
ఎవరికి తెలుసమ్మా ఆ వివరాలు : సీతమ్మ :

2. చరణం : మల్లెలతో మంతనమాడి — జాబిలితో జాబులు పంపి
సిగ్గుల ముంగిట ముగ్గులు దాటి — వెచ్చని ఊపిరి వేణువులూది,
ఏశృతిలో పాడిందో ఈ అనురాగం
ఎవరికి తెలుసమ్మా ఆ రామాయణం : సీతమ్మ :

పాట : 4 రచన : వేటూరి సుందరరామమూర్తి

పాడినవారు : యస్. జానకి, యస్.పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : అతడు : పూతరేకులాంటి గుంటరో
దాని పులకరింత తీపిమంటరో
దీని పులుపులన్ని నంజుకుంటరో
పరువాల పిట్టా — దీన్ని పట్టేది ఎట్టా ?

ఆమె : కూత మీద వున్న పుంజురో
ఆడు కుర్రకారు దోర గింజరో
ఈడి ముద్దు ముదురుతున్న ముంజరో
ఆబోరుగిత్తా — దీన్ని ఆపేది ఎట్టా?

చరణం 1

అతడు : సన్నగ చిన్నది నవ్విందంటే సన్నజాజి పూసే
కుర్రది వర్రగ నడిచిందంటే కూచిపూడి వెలిసే

ఆమె : ఆమాట నువ్వంటే — నీ మనసు నేవింటే
చలి పెరిగి రమ్మంటే — మెలి తిరిగి పోతుంటే

అతడు : అన్నట్టు వున్నట్టు నీ నడుమే — ఉలికి ఉలికి పడుతుంటే : కూతమీద:

ఆమె : చూసిన కన్నుల కాసిన వెన్నెల — ఎండకన్న ఉడుకు
జాజులు వాడిన గాజులు చిట్లిన — మోజులెంత దుడుకు

అతడు : నెలవంక నాకోసం—ఇలవంక దిగివస్తే
నేలేత ఎన్నెల్లే—నన్నల్లుకుంటుంటే

ఆమె : నాముద్దు నీముద్దు ఇద్దరికీ — నిదర చెదరగొడుతుంటే పూతరేకు

పాట : 5 రచన : వేటూరి సుందరరామమూర్తి

పాడినవారు: యస్.పి. బాలసుబ్రహ్మణ్యం

పల్లవి : రామబంటు నేనేరా — శ్రీరామబంటు నేనేరా
రక్కసిమూకల ఉక్కడగించి — రామకార్యమును తీర్చగ వచ్చిన
రామబంట నేనేరా — శ్రీరామబంటు నేనేరా
రాం రాం రాం రాం జైరాం రాం రాం రాం—

చరణం.1 పదితలలున్న పతితులెరుగరు — మగువకు మానమే ప్రాణమురా
అరెకుంక బుద్దులు లంకకు చేటని — అంబపలికి నీపంబ అదరగా
కళ్ళు నెత్తికెక్కినందుకు కన్నెపిల్లల్ని చెరబట్టి నందుకు
తన్ను, కొంపలెన్నో కాల్చినందుకు—కొట్టు ఎద్దుతోక కొరికి ఎన్నుపోటు పొడిచి
నిండు ప్రాణాలెన్నో తీసినందుకు
కొడతా, తిడతా, భరతం పడతా :రామబంటు:

చరణం:2 నీ పుటకే భూమికి భారం—నువు బ్రతికుండడమే నేరం
శీలాపహరణం చేసినందుకు — చేస్తా చూడరా వస్త్రాపహరణం.
వళ్ళుబలిసి వున్నందుకు — కుళ్ళు బుద్ధిపుట్టి నందుకు
చంపు కల్లుతాగి తూలినందుకు — నిప్పుతొక్కి పేలినందుకు
చింపు అడ్డమైన గడ్డి గొడ్డులాగకతికి—ఒడ్డూ పొడుగూ పెరిగినందుక
కొడతా, తిడతా, భరతం పడతా — :రామబంటు:

:: శుభం ::

కాంతి ప్రింటింగ్ ప్రెస్, విజయవాడ—520 002.

తా రా గ ణం

చిరంజీవి, మోహన్‌బాబు, రాజబాబు, హరిప్రసాదు, ముక్కామల, పెమ్మసాని రామకృష్ణ, ఎ.ఇ. మనోహర్ (శ్రీలంక), కె.కె. శర్మ, జోకర్ తులసి, చెవా (గుండు) వీరయ్య, గీత, సత్యకళ, అనిత.కల్పనారాయ్, జయవాణి, అత్తిలిలక్ష్మి.

అ తి థి న టీ న టు లు

ప్రభాకరరెడ్డి, వాగేష్, జయమాలిని.

నేపథ్యగాయకులు: యస్.పి. బాలసుబ్రహ్మణ్యం, పి.సుశీల, యస్.జానకి, పూర్ణచంద్రరావు.

డిస్ట్రిబ్యూటర్స్

ఆంధ్రా : ది పూర్ణా పిక్చర్స్ (ప్రై) లిమిటెడ్; విజయవాడ.

సీడెడ్ : (చిత్తూరు మినహా) గుప్తా ఫిలిమ్స్, (తూపూర్ణా పిక్చర్స్)

చిత్తూరు : గుప్తా ఫిలిమ్స్ శ్రీకాళహస్తి

సాంకేతిక నిపుణులు

మాటలు : శ్రీ గొల్లపూడి

పాటలు : వేటూరి సుందరరామమూర్తి

సంగీత దర్శకులు : సత్యం

ఫోటోగ్రఫీ : పి. విజయ్

కూర్పు : డి. రాజగోపాలరావు

నృత్య దర్శకులు : బి. హీరాలాల్

స్టంట్స్ : కె. యస్. మాధవన్

దుస్తులు : బి. నారాయణరావు

మేకప్ : పి. నాగేశ్వరరావు, టి. నారాయణ

స్టిల్స్ : పి. గంగాంధరరావు

కళ : యం. కృష్ణ

సహకారదర్శకులు: యం. నందకుమార్, ఆర్. తరణీరావు

సహాయదర్శకుడు: టి. వి. నాగ సుబ్రహ్మణ్యం

ప్రొడక్షన్ ఎక్జిక్యూటివ్స్ : వి. సుందరం, పి. రఘురాం

కథ : యస్. సంబంధం

పబ్లిసిటి : గంగాధర్

ప్రెస్‌పబ్లిసిటి : జి. వి. జి.

రికార్డింగ్, రీరికార్డింగ్ : పి. వి. కోటేశ్వరరావు (జెమిని)

లేబొరేటరీ : జెమిని (కలర్)



రవిచిత్ర ఫిల్మ్సు
శ్రీరామ బంటు
ఈస్ట్మన్ కలర్